
sahanamvande.com

సహనం వందే

epaper.sahanamvande.com

హైదరాబాద్ | 10-11-2026 మంగళవారం | సంపుటి-02 సంచిక : 190 EDITOR: ROHINI





సీబీఐ వలలో జేఎన్టీయూ

కోట్ల కుంభకోణం... ఉలిక్కిపడిన యూనివర్సిటీ



రాష్ట్రంలో పేరుమోసిన ప్రతిష్ఠాత్మక సాంకేతిక విద్యాసంస్థ హైదరాబాద్ జేఎన్టీయూలో భారీ ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. యూనివర్సిటీలో జరుగుతున్న నిధుల దుర్వినియోగం, ఆదాయపు పన్ను ఉల్లంఘనలు, పరిపాలనాపరమైన అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి ఫిర్యాదు అందింది. కె.పి. భాగ్య వెంకట కుమార్ అనే వ్యక్తి ఈ ఫిర్యాదును నేరుగా ఢిల్లీలోని సీబీఐకి సమర్పించారు. ఈ ఫిర్యాదును తీవ్రంగా పరిగణించిన సీబీఐ అధికారులు విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది.


- సహనం వందే, హైదరాబాద్

- గత రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుపై ఆరోపణలు
- నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్లు ఇచ్చినట్లు ఫిర్యాదు
- ప్రభుత్వ ప్రాజెక్ట్ నిధులను దారి మళ్లించారని విమర్శలు
- తప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లతో కోట్ల దందా
- స్వతంత్ర దర్యాప్తు కోసం పలువురి డిమాండ్
- గవర్నర్, ముఖ్యమంత్రులకూ ఫిర్యాదు

యూనివర్సిటీలో జరిగిన ఈ కుంభకోణంలో ప్రధానంగా కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) ప్రమోషన్లలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పట్లో రిజిస్ట్రార్‌గా పనిచేసిన కె.వెంకటేశ్వర రావు హయాంలో నిబంధనలను తుంగలో తొక్కి కొందరికి ప్రమోషన్లు కట్టబెట్టారని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ ఉత్తర్వులను, యూనివర్సిటీ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ప్రొఫెసర్ హోదాలు పొందారని, చివరకు రిజిస్ట్రారే స్వయంగా ప్రొఫెసర్ పదవిని పొందడంపై అభ్యంతరం వ్యక్తమైంది. ఈ నిబంధనల ఉల్లంఘనల వల్ల ప్రభుత్వ ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారం పడిందని ఆడిట్ ద్వారా వెల్లడైంది.

పరీక్షల విభాగంలో ఆడిట్ అభ్యంతరాలు

పదవుల దుర్వినియోగానికి సంబంధించి పరీక్షల విభాగం డైరెక్టర్‌గా పనిచేసిన కాలంలోనూ తీవ్రమైన ఆడిట్ అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఫైనాన్షియల్ కోడ్, ట్రెజరీ నిబంధనలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకున్నట్లు స్థానిక ఫండ్ ఆడిట్ తేల్చింది. ఈ వ్యవహారంలో ఆ వ్యక్తి హైదరాబాద్, చుట్టుపక్కల


భారత సరకార్ / GOVERNMENT OF INDIA
పులిస ఉపమహానిరీక్షక కార్యాలయ, బ్యూరో ఆఫ్ పులిస్, కేంద్రీయఅన్వేషణబ్యూరో (సీ.బీ.ఆఐ.),
CENTRAL BUREAU OF INVESTIGATION (CBI)
ఎస్‌సీబీ - హైదరాబాద్ / B-HYDERABAD
3rd Floor, Kendriya Sadan, Sultan Bazaar, Koti, Hyderabad-95
తీసరి మంజిల, కేంద్రీయసదన, సుల్తానబజార్, కోఠి, హైదరాబాద్-95
फोन / Phone: 040-24732762, 63, 64 & 68 and 24734667
Fax: 040-24731662, E-mail: hobhyd@cbi.gov.in

No.CS/C.No. 22/2026/ 1132 Dated: 23.10.2026
5776/2
26/10/26

To
The Chief Vigilance Officer/Registrar
Jawaharlal Nehru Technological University
Kukatpally, Hyderabad, Telangana- 500085

Sub: Forwarding of complaint - reg.

26 OCT 2026

Sir,

Please find enclosed herewith a complaint dt. 13.08.2026 received from Shri K.P. Bhagya Venkata Kumar, r/o H.No. 4-82/2/5, Bhavani Nagar, Kodad Suryapet Dist.- 5082026, Mob: 9848604116 alleging financial irregularities in National Projects, misappropriate of Govt. funds, financial fraud and misuse of university autonomy in Jawaharlal Nehru Technological University Kukatpally, Hyderabad .

The complaint is forwarded herewith, in original, for taking necessary action, as deemed fit, at your end. CBI, ACB, Hyderabad branch has not conducted any enquiry into the matter.

Yours sincerely,
23.10.26
(K. Sivasupramani, IPS)
Head of Branch & DIG
CBI, ACB, Hyderabad

Encl: As above

Copy to:
Shri Shri K.P. Bhagya Venkata Kumar, r/o H.No. 4-82/2/5, Bhavani Nagar, Kodad Suryapet Dist.- 5082026, Mob: 9848604116 for information and to have all future correspondences on the above subject to the addressee.

ప్రాంతాల్లో భారీగా స్థిరాస్తులు, కమర్షియల్ ప్రాపర్టీలను కూడబెట్టారని ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఆయన వద్ద ఉన్న ఆస్తులు ఆదాయానికి మించి ఉన్నాయని, దీనిపై సమగ్ర విచారణ జరగాలని ఫిర్యాదుదారుడు కోరారు.

అధికారాల దుర్వినియోగం...

యూనివర్సిటీ సర్వీస్ నిబంధనలలోని రూల్ 37 ప్రకారం విద్యాసంస్థల పాలన పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఉండాలి. కానీ ఇక్కడ మాత్రం నిబంధనలను లెక్కచేయకుండా కేవలం యూనివర్సిటీ స్వయంప్రతిపత్తిని అడ్డుపెట్టుకుని ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఫిర్యాదులో వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల విశ్వవిద్యాలయ వ్యవస్థే ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. పరిపాలనాపరమైన ఈ అక్రమాలపై ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ వెంటనే స్పందించి నిష్పాక్షపక్ష విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

పరిశోధన నిధుల మళ్మింపు

కేంద్ర ప్రభుత్వ సంస్థలైన యూజీసీ, ఏఐసీటీఈ, డీఎస్‌టీ ఎస్ఈఆర్‌బీ వంటి సంస్థలనుంచి రీసెర్చ్ ప్రాజెక్టుల కోసం భారీగా నిధులు వస్తుంటాయి. అయితే జేఎన్టీయూహెచ్‌లో ఈ పరిశోధన ప్రాజెక్టుల నిధుల ఖర్చులో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.అకౌంటెంట్ జనరల్, లోకల్ ఫండ్ ఆడిట్ బృందాలు ల్యాబ్ పరికరాలు, ప్రాజెక్ట్ ఆస్తులను పరిశీలించ దానికి వెళ్లినప్పుడు కొందరు అధికారులు తీవ్ర అడ్డంకులు సృష్టించారు.తనిఖీలను కావాలనే ఆలస్యం చేయడం లేదా అడ్డుకోవడం లాంటి చర్యలకు పాల్పడ్డారని ఆడిట్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

తప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు

రికార్డులలో చూపించిన ల్యాబ్ పరికరాలు క్షేత్రస్థాయిలో అసలు కొనుగోలు చేయనేలేదని ఆడిట్‌లో బయటపడింది. ప్రభుత్వ ఏజెన్సీలకు సమర్పించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు అన్నీ పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడినవని ఆరోపణలు వెల్లువెత్తాయి. నిధులు దుర్వినియోగం కాలేదని నమ్మించడానికి తప్పుడు పత్రాలను సృష్టించి ప్రభుత్వానికి సమర్పించారని ఫిర్యాదులో వివరించారు. ఈ రికార్డులను పరిశీలించి


మాజీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

తప్పుడు సర్టిఫికెట్లకు క్లియరెన్స్ ఇచ్చిన వారిలో కొందరు రిటైర్డ్ ఫైనాన్స్ అధికారులు కూడా ఉన్నట్లు తేలింది. అంతేకాకుండా ప్రస్తుతం విధుల్లో ఉన్న ఒక ఫైనాన్స్ అధికారిపై సొంత చెల్లెలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయని సమాచారం. పలు సెక్షన్ల కింద కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తిని కీలకమైన ఫైనాన్స్ అధికారి పదవిలో కొనసాగించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

చర్యల కోసం అధికారులకు విజ్ఞప్తి

ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కూడా రంగంలోకి దించాలని కోరారు. జీఎస్టీ నిబంధనల ఉల్లంఘనలు, ఆదాయపు పన్ను శాఖకు సంబంధించిన ఫైళ్లు, విజిలెన్స్ విభాగాలు సమన్వయంతో పనిచేసి తప్పు చేసిన వారిపై క్రిమినల్, సివిల్, డిపార్ట్‌మెంటల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ప్రతులను ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గవర్నర్ కార్యాలయం, ఏజీ ఆడిట్ డైరెక్టర్, ఏసీబీ కమిషనర్‌లకు అందజేశారు. ఉన్నత విద్యాలయాలను భ్రష్టుపట్టిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న ఈ ఘటనపై రాబోయే రోజుల్లో ఎలాంటి చర్యలు ఉంటాయో వేచి చూడాలి.

లక్షల వెల.. కెమెరా వెలవెల

యాపిల్ "మడత" పేచీ

- ఫోల్డబుల్ రేసులో వెనుకడుగు!
- టెలీఫోటో లేని ఐఫోన్ డ్యూయో
- కొనుగోలుదారుల తీవ్ర అసంతృప్తి
- ఆండ్రాయిడ్ గెలిచింది.. యాపిల్ ఓడింది!

టెక్ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు తెస్తామంటూ గొప్పలు చెప్పుకునే యాపిల్ సంస్థ, ఎంతో ఆర్భాటంగా మార్కెట్లోకి తీసుకొచ్చిన తొలి ఫోల్డబుల్ ఫోన్ ఐఫోన్ డ్యూయో ఇప్పుడు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. సామ్‌సంగ్, గూగుల్ లాంటి ఆండ్రాయిడ్ దిగ్గజాలు మార్కెట్లో ఏడేళ్లుగా ఫోల్డబుల్ ఫోన్ల టెక్నాలజీలో దూసుకుపోతుంటే, యాపిల్ మాత్రం ఏడేళ్లపాటు హోమ్‌వర్క్ చేసి మరీ తీసుకొచ్చిన ఈ డివైస్‌లో కనీస హంగులు కూడా లేకపోవడం టెక్ నిపుణులను విస్మరిస్తోంది. ముఖ్యంగా కెమెరా సెటప్, గుండెలు గుబేలుమనిపించే భారీ ధర విషయాల్లో వినియోగదారులకు తీవ్ర నిరాశే మిగులుస్తోంది.

- సహనం వందే, హైదరాబాద్



కెమెరా సెటప్ దగ్గరికి వచ్చేసరికి, యాపిల్ ఈసారి పూర్తిగా నిరాశపరిచిందనే చెప్పాలి. ఇందులో కేవలం రెండు 48-మెగాపిక్సెల్ సెన్సార్లు మాత్రమే ఇవ్వడం గమసార్హం. మార్కెట్లో ఇదే రేంజ్‌లో, అంతకంటే తక్కువ ధరలో లభిస్తున్న చాలా ఆండ్రాయిడ్ ఫోన్లలో అద్భుతమైన టెలీఫోటో జూమ్ లెన్సులు ఉంటున్నాయి. కానీ ఐఫోన్ డ్యూయోలో డెడికేటెడ్ టెలీఫోటో కెమెరా లేకపోవడం టెక్ ప్రియులకు పెద్ద మైనస్‌గా మారింది. అయితే, ఫోల్డబుల్ డిజైన్‌ను బేస్ చేసుకుని డ్యూయో ప్రివ్యూ లాంటి ఫీచర్లద్వారా ఫోటోలు తీసుకునే విధానంలో కొన్ని మ్యాజిక్‌లను యాపిల్ చూపించడానికి ప్రయత్నించినా,అసలైన జూమ్ కెమెరా లోటును మాత్రం అది ఏమాత్రం భర్తీ చేయలేకపోయింది.

ధర చూస్తే గుండె గుబేలు

ఇక పెర్ఫార్మెన్స్ పరంగా చూస్తే, ఇందులో వాడిన ఏ20 ప్రో చిప్ తన శక్తి ఏంటో నిరూపించుకుంటుందనే మాట వాస్తవమే. వేపర్ ఛాంబర్ కూలింగ్ సిస్టమ్ ఉండటం వల్ల ఎంత పెద్ద గేమింగ్ సెషన్స్ ఆడినా, భారీ ఏఐ వర్క్‌లోడ్స్ రన్ చేసినా ఫోన్ అసలు వేడెక్కదు. బ్యాటరీ లైఫ్ కూడా రోజంతా ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగిపోతుంది. కానీ, ధర విషయానికి వస్తేనే అసలు షాక్ తగులుతుంది! అమెరికాలో దీని ధర సుమారు రెండు వేల డాలర్లు ఉండగా, మన దేశంలో దీని అధికారిక ప్రారంభ ధర ఏకంగా రూ. 2,99,900 నుంచి షురూ అవుతుంది. ఒకవేళ ఎక్కువ స్టోరేజ్ వేరియంట్ కావాలనుకుంటే ధర నాలుగున్నర లక్షల రూపాయల వరకు వెళ్తుంది. సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ సిరీస్ మన దేశంలో చాలా తక్కువ ధరకే అందుబాటులో ఉన్నప్పుడు, కేవలం బ్రాండ్ పేరు చూపిస్తూ యాపిల్ పెట్టిన ఈ భారీ ధర ఎవరికి నప్పుతుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.

ఆండ్రాయిడ్ కంటే యాపిల్ లేట్ ఎంట్రీ

సామ్‌సంగ్, ఇతర ఆండ్రాయిడ్ ఫోల్డబుల్ ఫోన్లతో పోలిస్తే, యాపిల్ డిజైన్ పరంగా కొంత పాలిష్ తెచ్చినప్పటికీ ఫ్రీడమ్ విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉంది. ఆండ్రాయిడ్ ఫోల్డబుల్ ఫోన్లలో ఉన్నట్లుగా దీన్ని పెద్ద స్క్రీన్‌పై డెస్క్‌టాప్ మోడ్‌లా వాడుకునే ఫుల్ విండోయింగ్ ఫ్రీడమ్ లేదా మినీ-మ్యాక్ లాంటి అనుభూతిని యాపిల్ ఇవ్వలేకపోయింది. కేవలం ఒక పెద్ద ఐఫోన్‌ను మడతపెట్టే సౌలభ్యం ఇచ్చారే తప్ప, ఐప్యాడ్ లాగా దీన్ని పూర్తిగా ప్రొడక్టివిటీ టూల్‌లా మార్చలేకపోయారు. ఎనిమిదేళ్ల హోమ్‌వర్క్ తర్వాత తెచ్చినప్పటికీ, ఫోల్డబుల్ స్క్రీన్‌లు సాధారణ గ్లాస్ కంటే సున్నితంగా ఉండటం, అనుకోకుండా కింద పడితే స్క్రీన్ దెబ్బతినే ముప్పు అలాగే ఉండటం దీని మన్నికపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది.

ఖరీదైన ప్రయోగం

మొత్తంగా చెప్పాలంటే, ఐఫోన్ డ్యూయో అనేది యాపిల్ చేసిన ఒక ఖరీదైన ప్రయోగం మాత్రమే. కెమెరాలో టెలీఫోటో లెన్స్ లేకపోవడం, ఆండ్రాయిడ్ ఇస్తున్న ఫ్రీడమ్ లేకపోవడం, సామాన్యులను గజగజలాడించే మూడు లక్షల రూపాయల భారీ ధర వంటి అంశాలు ఈ ఫోన్‌ను కింది స్థాయికి నెట్టేస్తున్నాయి. టెక్నాలజీ ఎంత మారినా, ఫీచర్లు పరిమితంగా ఉన్నప్పటికీ కేవలం స్టేటస్ సింబల్ కోసం మాత్రమే మూడు లక్షలు వెచ్చించడం ఎంతవరకు సమంజసం అనేది వినియోగదారులే బేరీజు వేసుకోవాలి.

అమెరికా రాజకీయాల్లో ముస్లిం శకం

మధ్యంతర ఎన్నికల్లో సంచలన విజయాలు

- రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఓటర్లు
- మితవాద రాజకీయాలకు గట్టి ఎదురుదెబ్బ
- మారుతున్న రాజకీయ సమీకరణాలు

అమెరికా దేశ రాజకీయాల్లో ఎప్పుడూ లేని విధంగా ఒక సరికొత్త మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఒక వర్గానికి మాత్రమే పరిమితం అనుకున్న రాజకీయాల్లో ఇప్పుడు ముస్లిం నాయకులు, ఓటర్లు కీలక శక్తిగా మారుతున్నారు. అక్కడి రాజకీయ సమీకరణాలను పూర్తిగా తలకిందులు చేసేలా ఈ ఎదుగుదల సాగుతోంది. దీనిని కేవలం ఒక యాదృచ్ఛిక పరిణామంగా చూడలేమని, అమెరికన్ సమాజంలో ఇది ఒక బలమైన అడుగు అని పరిశీలకులు భావిస్తున్నారు. - సహనం వందే, అమెరికా



తాజాగా జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. అమెరికా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా అబ్దుల్ ఎల్-సయ్యద్ సెనేటర్‌గా ఎన్నికై సరికొత్త చరిత్ర సృష్టించారు. అలాగే గతంలో న్యూయార్క్ నగర మేయర్‌గా జోహ్రాన్ మామ్దాని ఎన్నికవడం కూడా పెద్ద సంచలనంగా మారింది. ఎన్నడూ లేనివిధంగా ముస్లిం అభ్యర్థులు అన్ని స్థాయిల్లోనూ విజయాలు సాధించి, తమ సత్తా ఏమిటో గట్టిగా నిరూపించారు.

రికార్డు స్థాయిలో ఎన్నికల విజయాలు

కౌన్సిల్ ఆన్ అమెరికన్-ఇస్లామిక్ రిలేషన్స్ అంటే కేయిర్ సంస్థ గణాంకాల ప్రకారం ఈసారి ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఫెడరల్, రాష్ట్ర, స్థానిక స్థాయిలను కలుపుకుని 97 స్థానాల్లో ముస్లిం అభ్యర్థులు ఘన విజయం సాధించారు. గతంలో ఎన్నడూ లేనటువంటి రికార్డు ఇది. 21 రాష్ట్రాల్లో ఈ విజయాలు నమోదు కాగా, మరో 15 స్థానాల్లో ముస్లిం అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. రాష్ట్ర అసెంబ్లీలలో 38 మంది ముస్లిం అభ్యర్థులు పీఠం దక్కించుకున్నారు.

కాంగ్రెస్‌లో పెరుగుతున్న ప్రాతినిధ్యం

స్థానిక కౌంటీలు, మున్సిపాలిటీలు, విద్యా, న్యాయపరమైన కీలక పదవులలో కూడా డజన్ల కొద్ది ముస్లిం అమెరికన్లు గెలుపొందారు. కేయిర్ సంస్థ డైరెక్టరీ వివరాల ప్రకారం మొత్తం 26 రాష్ట్రాల్లో 255 మంది ముస్లిం అభ్యర్థులు వివిధ స్థాయిలలో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అమెరికా కాంగ్రెస్‌లో కూడా ఈ ప్రాతినిధ్యం క్రమంగా బలపడుతోంది. ప్రతినిధుల సభలో మొత్తం ఏడుగురు ముస్లిం సభ్యులు ఉన్నారు. ఆండ్రే కార్సన్, ఇల్హాన్ ఒమర్, రషీదా త్లైబ్, లతీఫా సైమన్, అయిషా వహాబ్ వంటివారితో పాటు తాజాగా కొత్త ముఖాలు కూడా కాంగ్రెస్‌లోకి అడుగుపెట్టబోతున్నాయి.

భారీగా పెరిగిన ముస్లిం ఓటర్ల రిజిస్ట్రేషన్

కేవలం నాయకుల గెలుపు మాత్రమే కాకుండా ఓటర్ల స్థాయిలో కూడా పెను మార్పు వచ్చింది. కేయిర్ సంస్థ అంచనా ప్రకారం గతంలో 12 లక్షలుగా ఉన్న రిజిస్టర్డ్ ముస్లిం ఓటర్ల సంఖ్య, ఇప్పుడు ఏకంగా 30 లక్షలకు పైగా పెరిగింది. ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోషల్ పాలసీ అండ్ అండర్‌స్టాండింగ్ నివేదిక ప్రకారం అర్హులైన ముస్లింలలో ఓటరు నమోదు రేటు గతంలో 60 శాతంగా ఉంటే, ఆ తర్వాత 85 శాతానికి ఎగబాకింది. ఈ ఎన్నికల్లో ముస్లిం ఓటర్లలో 80 శాతం మంది డెమొక్రాట్ పార్టీ వైపు మొగ్గు చూపగా, కేవలం 6 శాతం మంది మాత్రమే రిపబ్లికన్ పార్టీకి ఓటు వేశారు.

మితవాదులకు పెద్ద సవాల్

సెప్టెంబర్ 11 దాడులు జరిగిన న్యూయార్క్ నగరంలోనే ముస్లిం మేయర్ ఎన్నిక కావడం అక్కడి మితవాదులకు పెద్ద సవాల్‌గా మారింది. గత 2 దశాబ్దాలుగా రైట్ వింగ్ నాయకులు, మీడియా ముస్లింలకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రచారం చేసినప్పటికీ ఈ ఓటర్ల కూటమి చెక్కుచెదరలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రచారంలో బరాక్ ఒబామా పేరు మధ్యలో హుస్సేన్ అని వాడటం, అబ్దుల్ ఎల్-సయ్యద్ విషయంలో కూడా అదే వ్యూహాన్ని అనుసరించి ఆయన మధ్య పేరును ప్రస్తావించడం గమనించదగ్గ విషయం. పాలస్తీనా నిరసనలపై చర్యలు, ఇరాన్ దేశంపై విమర్శలు వంటివి మితవాద రాజకీయాల్లో భాగమయ్యాయి.